# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం
12.02.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## సింగరేణికి కొత్త బాస్

### ఎట్టకేలకు రెగ్యులర్ సీఎండీ నియామకం



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయి న సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌కు కాంగ్రెస్ స ర్కార్ ఎట్టకేలకు రెగ్యులర్ సీఎం డీని నియమించింది. రెండేండ్ల తర్వాత సంస్థ కొత్త బాస్‌గా సీని యర్ ఐఏఎస్ జ్యోతి బుద్ధప్ర కాశ్‌కు బాధ్యతలు అప్పగిం చింది. వివాదాలకు సింగరేణి కేరాఫ్ అడ్రస్‌గా మారుతుం డటంతో అప్రమత్తమైన సర్కార్.. ఎట్టకేలకు రెగ్యులర్ సీఎండీని నియమించింది. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక ఇంతకాలం సంస్థకు సీఎండీలుగా పనిచేసిన వారంతా ఇన్‌చార్జ్ సీఎండీలే కావడం గమనార్హం.

## మూడు కార్పొరేషన్లకు స్పెషల్ ఆఫీసర్‌గా జయేశ్‌రంజన్

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా శ్రీజన**

**మల్కాజిగిరి కమిషనర్‌గా వినయ్ కృష్ణారెడ్డి**

**యథాస్థానంలో కర్ణన్**

**ఐఏఎస్, అధికారుల ట్రాన్స్‌ఫర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 11:

కొత్తగా ఏర్పాటుచేసిన మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు స్పెషల్ ఆఫీసర్‌గా హెచ్ ఎండీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా పలువురు ఐఏఎస్, నాన్ క్యాడర్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీని మూడుగా విభజించిన ప్రభుత్వం.. కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)తో పా టు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీ ఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)లను ఏర్పాటు చేసింది. వీటికి ప్రత్యేకంగా కమిషనర్లను నియమించిన ప్రభు త్వం వారిపై ప్రత్యేక అధికారిని నియమించిం ది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను కొనసాగించింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా జీ శ్రీజన, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా టీ వినయ్‌కృష్ణారెడ్డిని నియమించింది. ఇటీవల అత్యంత వివాదాస్పదంగా మారి వార్తల్లో నిలిచిన సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా ప్రభుత్వ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్‌ను నియమిం చింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ రఘురామ్‌శర్మను పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. దీంతోపాటు మంత్రి శ్రీధర్‌బాబు ఓఎస్డీగా అదనపు బాధ్యతలను అప్పగించింది.

# హస్తందే జోరు

## మున్సిపోల్స్‌లో ఆధిక్యానికి అవకాశం



**70 శాతం మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ కైవశం**

**7 కార్పొరేషన్లలో 5 కాంగ్రెస్ ఖాతాలోకే!**

**కరీంనగర్, నిజామాబాద్‌లో బీజేపీకి లభించనున్న మెజారిటీ?**

**ఈ ఎన్నికల్లోనూ కారు జోరు అంతంతే**

**ఉమ్మడి మెదక్‌లో మాత్రమే స్వల్ప ఆధిపత్యం**

**సిరిసిల్లలో ఎగరనున్న గులాబీ జెండా**



5లో..

### కారు స్పీడ్? లేనట్లే?

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్‌కుకు.. ఈ ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు దక్కకపోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. గత మునిసిపల్ ఎన్నికల్లో దాదాపు 95 శాతానికి పైగా సీట్లు దక్కించుకున్న గులాబీ పార్టీ.. ఈసారి మాత్రం ఉమ్మడి మెదక్ జిల్లా వరకే తన పట్టు కాస్త నిలుపుకోగలిగింది. ఇక ఎన్నికలు జరిగిన ఏడు కార్పొరే షన్లలో అన్ని చోట్లా బీఆర్‌ఎస్‌కు ఆశాజనకమైన ఫలితాలు రాకపోవచ్చని తెలుస్తోంది.

రాష్ట్రంలో మునిసిపాలిటీలపైనా కాంగ్రెస్ జెండా ఎగిరే అవకాశం కనిపిస్తోన్నట్లుగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకున్న అధికార పార్టీ.. మునిసిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.70 శాతానికి చేరువలో మునిసిపాలిటీలు, 5 కార్పొరేషన్లలో హస్తం పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించే అవకా శాలున్నాయి. ఇక మిగిలిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యర్థి పార్టీలతో కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది.

### మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మనవే

**కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజల్లో హర్షం**

**బీఆర్‌ఎస్‌పై జనంలో ఇప్పటికీ విముఖత**

**బీజేపీకి తెలంగాణలో పరిస్థితులు ఎన్నటికీ అనుకూలంగా ఉండవు.. ఖర్గేతో సీఎం**

**నేడు రాహుల్, కేంద్ర మంత్రులతో సీఎం భేటీ**



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్




**హైదరాబాద్:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఇచ్చారు అధికారులు. రాష్ట్ర వ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సి పాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు.

# 16న మేయర్లు, చైర్‌పర్సన్ల ఎన్నిక

**కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రక్రియ**

**మెజారిటీ సభ్యుల మద్దతుతో పదవి**

**ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ఓటు హక్కు**

**పార్టీలకు విప్ జారీ చేసే హక్కు**

**వేరే పార్టీ వారికి మద్దతిస్తే సభ్యత్వం రద్దు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరి గిన 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు ఈ నెల 16న చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరగనుంది. అదేరోజున ప్రమాణ స్వీకా రం నిర్వహించనున్నారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 ప్రకారం ఈ ప్రక్రియ జరగనుంది. మున్సి పల్ ఎన్నికల ఫలితాలు ఈ నెల 13న వెలువడనున్నా యి. గెలుపొందిన కౌన్సిలర్లు/కార్పొరేటర్లతో ఈ నెల 16 ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారు. ఉదయం 11 గంట లకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. మధ్యా హ్నం 12.30 గంటలకు చైర్‌పర్సన్/మేయర్ ఎన్నిక, తర్వాత వైస్ చైర్‌పర్సన్/డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహి స్తారు. ఇందుకోసం సంబంధిత మున్సిపాలి టీ/కార్పొరే షన్ పరిధిలోని మొత్తం సభ్యుల్లో కనీసం సగం మంది కిపైన హాజరుకావాల్సి ఉంటుంది. సంబంధిత చైర్ పర్సన్/మేయర్ పదవికి నిర్ణయించిన రిజర్వేషన్ వర్తించే కౌన్సిలర్లు/కార్పొరేటర్లకు మాత్రమే పోటీ చేసే అవకాశం ఉంటుంది. పోటీలో ఉన్నవారికి మద్దతుగా చేతులు ఎత్తే విధానం ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఒకవేళ అభ్యర్థు లకు సమానంగా ఓట్లు వస్తే లాటరీ (డ్రా) ద్వారా విజేత ను నిర్ణయిస్తారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రక్రియ జరుగుతుంది.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తమ కౌన్సిలర్లు/కార్పొరేటర్లు ఎవరికి ఓటు వేయాలన్న దానిపై విప్ జారీ చేసే అధికారం ఉంటుంది. విప్‌ను ఉల్లం ఘించి, వేరే అభ్యర్థికి ఓటు వేసిన కౌన్సిలర్లు/కార్పొరేటర్ల సభ్యత్వం రద్దవుతుంది. సంబంధిత రాజకీయ పార్టీ ఫిర్యాదు మేరకు కలెక్టర్లు ఈ చర్య తీసుకుంటారు. అయి తే సదరు సభ్యుడు వేసిన ఓటు మాత్రం చెల్లుబాటు అవుతుంది.చైర్‌పర్సన్/మేయర్ ఎన్నికల్లో ఎక్స్–అఫీషియో సభ్యులు (ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు) కీలకం




కానున్నారు. ఎన్నికకు ముందే.. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సంబంధిత మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుం ది. రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్సీలు రాష్ట్రవ్యాప్తం గా ఏ కార్పొరేషన్, మునిసిపాలిటీలోనైనా ఒకచోట తమ పేరు నమోదు చేసుకోవచ్చు. లోక్‌సభ ఎంపీలు, ఎమ్మెల్యే లు మాత్రం తమ నియోజకవర్గం పరిధిలో ఏదో ఒక మున్సి పాలిటీ, కార్పొరేషన్‌లో పేరు నమోదు చేసుకుని ఓటు వేయవచ్చు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు.. భూసేకరణ షురూ



6లో..

మూసీ నది పునరు జ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచే సుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా ప్రారం భించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకట న విడుదల చేసింది.

# ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో బుధవారం నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటిల పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ మహేష్ బి గితే సందర్శించి,అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని



సూచనలు చేశారు.ఓటు కోసం వచ్చిన వృద్ధులు, వికలాంగ గులకు పోలీసులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికలు  బుధవారం నిర్వహిస్తుండగా వేములవాడ గవర్నమెంట్ హై స్కూల్ ఎదురుగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. బిజెపి కార్యకర్త ఆరంజ్ కలర్ షర్ట్ వేసుకున్నారని పోలీసులు అభ్యంతరం తెలపడంతో రామకృష్ణ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ కలర్ షర్ట్ వేసుకోవాలో పోలీసులే నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. అయినా కూడా పోలీసులు బిజెపి కార్యకర్తను 100 మీటర్ల దూరం వెళ్లాలని ఆదేశించారు. ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, తమ కార్యకర్తలు 100 మీటర్ల దూరంలో ఉన్న పోలీసులు ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# నిర్లక్ష్యంగా  గోవిందరాజుల స్వామి గుట్ట?

**వరంగల్ ప్రతినిధి :  వాస్తవం**

వరంగల్ నడి బొడ్డులో ఉన్న చారిత్రక శ్రీ గోవిందరాజుల స్వామి (జీఆర్) గుట్టను నిర్లక్ష్యం ఆవహించింది. ఈ గుట్టను కొందరు మినీ తిరుపతిగా భావిస్తారు. ఎత్తైన గుట్టపై నుంచి చూస్తే మహా నగరం కళ్ళముందున్న భ్రమ ప్రతీ ఒక్కరికి కలుగుతుంది. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన గుట్ట పట్ల ఎవరికీ పట్టింపులేకుండా పోయింది. భక్తులు నడిచి పైకొచ్చే గుడిమెట్లు, మెట్ల దారి కొంత వెడల్పు చేయాల్సి ఉంది. అలాగే వయసు పైబడిన భక్తుల సౌకర్యార్థం ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయాలని భక్తులు సూచించారు. ప్రస్తుతం భక్తుల సంఖ్య మందకొడిగా ఉంది. పాత గ్రేయిన్ మార్కెట్‌కు అతి సమీపంలో ఉన్న జీఆర్ గుట్ట చుట్టూ వాణిజ్య వ్యాపార భవన సముదాయాలతో పాటు నివాస గృహాలు కూడా ఉన్నాయి. అంతే



కాకుండా గుట్టకు సమీపంలో మాడ్రన్ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, పర్యాటక ప్రదేశాలున్నాయి. ఏళ్ళు గడుస్తున్నా నేటికీ జీఆర్ గుట్ట అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉండిపోయింది. చారిత్రక నేపథ్యం కలిగిన గుట్ట అభివృద్ధి గాకుండా కొన్ని శక్తులు అడ్డుపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు కొందరు ప్రజాప్రతినిధులు కూడా ఆ యా శక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు విమర్శలు వచ్చిపడుతున్నాయి. గోవిందరాజుల స్వామితోపాటు కాళభైరవ, ఆంజనేయ స్వామి తది తర దేవుళ్లు కొలువై ఉన్న జీఆర్ గుట్ట అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ విష యంలో విజిలెన్స్ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు చేస్తే అసలు  బాగోతం బయట పడుతుందని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని భక్తులు కోరుతున్నారు.

## మూడేళ్ల బాలుడిపై

# అంగన్వాడీ టీచర్ ఆగడం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన విద్వాన్ అనే మూడేళ్ల చిన్నారిపై అంగన్వాడీ టీచర్ మంగళవారం చిన్న పిల్లవాడు అని చూడకుండా కొట్టడం ... దాడి చేసిందని, బాలుడి తల్లిదండ్రులు బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సర్పంచులకు, చైర్మన్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించిన మొదటి రోజే ఇలాంటి సంఘటన జరగడం అత్యంత బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలపై సర్పంచులు ఇకనైనా కఠిన నిఘా ఉంచాలని, వారానికి రెండు మూడు సార్లు కేంద్రాలను సందర్శించి పిల్లలకు సరైన విద్య, పోషకాహారం, కోడిగుడ్లు అందుతున్నాయా లేదా తనిఖీ చేయాలని కోరారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన అంగన్వాడీ టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఎర్రవల్లిలో ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం ప్రారంభం

**ఐదు మండలాల రైతులు వినియోగించుకోవాలి**

**ఆయిల్ ఫామ్ డిస్టిక్ మేనేజర్ భాస్కర్ రెడ్డి**

**మార్కుక్ : వాస్తవం:**

మండల పరిధిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి గ్రామంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని బుధవారం  ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని ధర్మకాంట వద్ద ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సర్పంచ్ కవిత రామ్ మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మర్కుక్, వర్గల్, గజ్వేల్, ములుగు, జగదేవపూర్ మండలాలకు చెందిన రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను  ఈ కేంద్రంలో సేకరించి నిల్వ చేయనున్నారు. గతంలో దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడంతో రైతులకు రవాణా ఖర్చులతో ఇబ్బందులు ఎదురవుతుండేవి. ఇప్పుడు స్థాని



కంగా సేకరణ కేంద్రం అందుబాటులోకి రావడంతో రైతులకు మేలు జరగనుందని, ఈ సేకరణ కేంద్రంలో తూకం, నాణ్యత పరీక్షలు పారదర్శకం గా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రైతులకు చెల్లింపులు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ సేకరణ కేంద్రం కీలకంగా మారుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాము, జిల్లా కోఆర్డినేటర్ రాములు, హార్టికల్చర్ అధికారి సౌమ్య, ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, గజ్వేల్ ఫీల్డ్ ఆఫీసర్ తులసి, ఉపసర్పంచ్ సబిత కర్ణాకర్, రైతులు సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, రాజిరెడ్డి, నాయకులు బిక్షపతి తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ కప్‌లో లీగ్ మ్యాచ్‌లు ముగింపు

**నేటి నుంచి క్వార్టర్ ఫైనల్స్ ప్రారంభం**

**మార్కుక్, ఫిబ్రవరి 11**




బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మర్కుక్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న "కేసీఆర్ కప్" క్రికెట్ టోర్నమెంట్‌లో లీగ్ మ్యాచ్‌లు బుధవారం విజయవంతంగా ముగిశాయి. గురువారం నుంచి క్వార్టర్ ఫైనల్ పోటీలు ప్రారంభం కానున్నాయని మర్కుక్ సర్పంచి రాణి మల్లేశం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఈ పోటీలో పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీపడ్డాయి. లీగ్ దశలో అద్భుత ప్రతిభ కనబరిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.క్వార్టర్ ఫైనల్‌కు చేరిన జట్లకు నిర్వాహకులు కొన్ని సూచనలు చేశారు. ఆటగాళ్లు సమయానికి మైదానానికి చేరుకోవాలని, క్రీడాస్ఫూర్తితో ఆడాలని, అంపైర్ల నిర్ణయాలను గౌరవించాలని సూచించారు. గెలుపొందిన జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజే యనున్నట్లు తెలిపారు.ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఐక్య త, క్రమశిక్షణ, పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచి రాణి మల్లేశం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఉన్నారు.

# కారు-బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



**వాస్తవం : దౌలతాబాద్:**

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో ఎదురెదురుగా వస్తున్న కారు –బైక్ ఢీకొన్న ఘటనలో బైక్ పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. రాయపోల్ మండలం టెంకంపేట్ గ్రామానికి చెందిన దర్శనం బాబు పని నిమిత్తం రాయపోల్ నుండి టెంకంపేట్ గ్రామానికి వెళ్తున్న క్రమంలో రాయపోల్ హై స్కూల్ మూలమలుపు వద్ద ఎదురెదురుగా కారు బైక్ ఢీకొన్నాయి. అక్కడే ఉన్న స్థానికులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను ప్రకాష్, పైలట్ నర్సింలు సంఘటన స్థలానికి చేరుకొని బాధితునికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించారు.

# భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : వేములవాడ**



మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను వారు పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈపరిశీలనలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్ డి ఓ రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్‌బి ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం

**9లో ఓటేసిన మంత్రి దామోదర్**



**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగ ముగిసాయి . పట్టణంలో 20 వార్డులో గాను 16,400 ఓటర్లు ఉండగా 13061 మందిఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.79, 40/ శాతం పోలింగ్ నమోదయింది .ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాల వద్ద బార్లు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఉన్న తమ ఓటును వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలోని 13వ బూతులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 20 వార్డులలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలిపారు. సుదూర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఎస్సై పాండులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**పోలింగ్ సరళి సందర్శన**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ ల పరిధిలో బుధవారం నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి గరిమా అగ్రవాల్ పరిశీలించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల, అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే పోలింగ్ ని జిల్లాఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్‌ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధి లోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీనగర్‌లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.ఈపరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్, తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి జాతరకు ఘన ఏర్పాట్లు

### భక్తులకు అన్ని సౌకర్యాలు

**వాస్తవం: వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహాశివరాత్రి జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణలు, భారీ గేట్లు, వాహనాలను సక్రమంగా నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే శివార్చన కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదిక (స్టేజ్) ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలు వ పందిళ్లు, తాగునీటి సదుపాయం, స్వామి-అమ్మవార్ల రంగురంగుల విద్యు త్ దీపాల అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా సానిటేషన్ చర్యలు, పారిశుభ్రత పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, సీసీ రోడ్ల సౌకర్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేస్తూ ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# నేషనల్ కరాటేలో బంగారు పతకాలు సాధించిన నాచారం ఛాంపియన్స్

**వాస్తవం : ఉప్పల్:** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు గుంటూరు జిల్లా,మంగళగిరి నియోజక వర్గంలోని తాడేపల్లి,ఐ ర్ ఏ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు దేశంలోని నలుమూలల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర, ఉప్పల్ నియోజకవర్గ, నాచారం డివిజన్ నుండి బి.రాము స్పారింగ్ విభాగంలో బి.ఆదర్శిని కటాస్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పథకం సాధించారు. వీరిరువురిని తెలంగాణ చీఫ్ ఎగ్జామినర్ రాపోల్ సుదర్శన్ మరియు మాస్టర్. రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి బంగారు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాపోల్ సుదర్శన్ మాట్లాడుతూ,బి.రాము గౌడ్ మరియు ఆదర్శిని నేషనల్ కరాటేలో బంగారు పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే కాకుండా నేటితరం యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వీరు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలని దీవించారు.






# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రభుత్వ నిర్ణయాలు

### చెట్టిగారి నరేందర్ రావు

**వాస్తవం: రాజేంద్రనగర్**



ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిగారి నరేందర్ రావు విమర్శించారు. జిహెచ్ఎంసిని మూడు కార్పొరేషన్లు గా విభజిస్తూ అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం హైదర్గూడా చౌరస్తాలో నరేందర్ రావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కొలోన్ సుభాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రావు మాట్లాడుతూ... రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయడం రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా విలీనం చేయడం అన్యాయమన్నారు. 74 వ రాజ్యాంగ సవరణను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసు కుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాజేంద్రనగర్‌కు చెందిన ప్రజలు పాలనాపరంగా ఇబ్బందులను చవిచూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పునరాలోచించి ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రాజేంద్రనగర్‌ను సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలగం చిత్తారి, నల్లింగ్ అజయ్ కుమార్, శ్రీ వర్ధన్ రెడ్డి, సదా నంద్, రాజేష్, గిరి, ముఖేష్, హరీష్, ఆనంద్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190





# సొంత నిధులతో కాలువ శుభ్రం



**వాస్తవం, దౌల్తాబాద్:**

గ్రామంలో సాగునీటి కాలువలో పేరుకుపోయిన తుంగ, మట్టి కారణంగా నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శేరిపల్లి గ్రామ సర్పంచ్ నర్సింలు కాలువను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలో పేరుకుపోయిన తుంగ, మట్టి తొలగించడంతో నీటి ప్రవాహం సజావుగా మారిందని తెలిపారు. దీంతో గ్రామంలోని వ్యవసాయ పొలాలకు సాగునీరు చేరే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ చర్యతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధిగా కేవలం మాటలకే పరిమితం కాకుండా పనులతో ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



**వాస్తవం: సిరిసిల్ల**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్‌లోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రాజన్న భక్తుల సేవలకు వాట్స ఆఫ్ ప్రారంభం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం భక్తుల సులువుగా సేవలందించేందుకు వాట్స్ ఆఫ్‌తో సేవలను ప్రారంభించారు .Services in just a Few Clicks అనే సందేశంతో భక్తులకు అవసరమైన సమాచారం, సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకువచ్చింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ సూచనల మేరకు బుధవారం వేములవాడలో ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి రమాదేవి అధికారికంగా ఈ సేవలను ప్రారంభించారు. పోస్టర్‌లో ఉన్న క్యు ఆర్ కోడ్ స్కాన్ లేదా, 8736936969 నంబర్‌కు వాట్స్ ఆప్స్‌లో Hi అని మెసేజ్ పంపండి. అలా చేస్తే వెంటనే వాట్స్ ఆప్స్ చాట్‌బోట్ ద్వారా దేవస్థానం సేవల వివరాలు లభిస్తాయని తెలిపారు. ఈ సదుపాయాలను సౌకర్యం చేసుకోవాలని సూచించారు.

# హస్తందే జోరు

## మున్సిపోల్స్‌లో ఆధిక్యానికి అవకాశం



**70 శాతం మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ కైవశం**

**7 కార్పొరేషన్లలో 5 కాంగ్రెస్ ఖాతాలోకే!**

**కరీంనగర్, నిజామాబాద్‌లో బీజేపీకి లభించనున్న మెజారిటీ?**

**ఈ ఎన్నికల్లోనూ కారు జోరు అంతంతే**

**ఉమ్మడి మెదక్‌లో మాత్రమే స్వల్ప ఆధిపత్యం**

**సిరిసిల్లలో ఎగరనున్న గులాబీ జెండా**



### కారు స్పీడ్? లేనట్లే?

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కుకు.. ఈ ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు దక్కకపోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. గత మునిసిపల్ ఎన్నికల్లో దాదాపు 95 శాతానికి పైగా సీట్లు దక్కించుకున్న గులాబీ పార్టీ.. ఈసారి మాత్రం ఉమ్మడి మెదక్ జిల్లా వరకే తన పట్టు కాస్త నిలుపుకోగలిగింది. ఇక ఎన్నికలు జరిగిన ఏడు కార్పొరే షన్లలో అన్ని చోట్లా బీఆర్ఎస్‌కు ఆశాజనకమైన ఫలితాలు రాకపోవచ్చని తెలుస్తోంది.

**రాష్ట్రంలో మునిసిపాలిటీలపైనా కాంగ్రెస్ జెండా ఎగిరే అవకాశం కనిపిస్తోన్నట్లుగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకున్న అధికార పార్టీ.. మునిసిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.70 శాతానికి చేరువలో మునిసిపాలిటీలు, 5 కార్పొరేషన్లలో హస్తం పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించే అవకాశాలున్నాయి. ఇక మిగిలిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యర్థి పార్టీలతో కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది.**

### మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మనవే

**కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజల్లో హర్షం**

**బీఆర్ఎస్‌పై జనంలో ఇప్పటికీ విముఖత**

**బీజేపీకి తెలంగాణలో పరిస్థితులు ఎన్నటికీ అనుకూలంగా ఉండవు.. ఖర్గేతో సీఎం**

**నేడు రాహుల్, కేంద్ర మంత్రులతో సీఎం భేటీ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 11** : రాష్ట్రంలో మునిసిపాలిటీలపైనా కాంగ్రెస్ జెండా ఎగిరే అవకాశం కనిపిస్తోన్నట్లుగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించు కున్న అధికార పార్టీ.. మునిసిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 70 శాతానికి చేరువలో మునిసిపాలిటీలు, 5 కార్పొరేషన్లలో హస్తం పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించే అవకాశాలున్నాయి. ఇక మిగిలిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యర్థి పార్టీలతో కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది. కాగా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కుకు.. ఈ ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు దక్కక పోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. గత మునిసిపల్ ఎన్నికల్లో దాదాపు 95 శాతానికి పైగా సీట్లు దక్కించు కున్న గులాబీ పార్టీ.. ఈసారి మాత్రం ఉమ్మడి మెదక్ జిల్లా వరకే తన పట్టు కాస్త నిలుపుకోగలిగింది. ఇక ఎన్నికలు జరిగిన ఏడు కార్పొరేషన్లలో అన్ని చోట్లా బీఆర్ ఎస్‌కు ఆశాజనకమైన ఫలితాలు రాకపోవ చ్చని తెలుస్తోంది. వీటిలో మూడు కార్పొరేషన్లలోనైతే పార్టీ ఉనికి నామమాత్రమే కానుందని స్పష్టమ వుతోంది. కాగా, ఉత్తర తెలంగాణలోని కార్పొరే షన్లు, మునిసి పాలిటీలను పక్కాగా దక్కించుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన బీజేపీ.. ఈ ప్రాంతంలోని రెండు కార్పొరేషన్లలో అధికార కాంగ్రెస్‌కు నువ్వా? నేనా? అన్నట్లుగా గట్టిపోటీనిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 116 మునిసిపాలిటీల్లో ఎన్నికలు జరగగా.. వీటిలో 70 శాతం మునిసిపాలిటీలను కాంగ్రెస్ పూర్తి ఆధిక్యంతో దక్కించు కునే అవకాశం కనిపిస్తోంది. మరో 20 శాతం మునిసిపాలి టీల్లో ప్రత్యర్థి పార్టీలతో గట్టిపోటీ నెలకొన్నా.. ఎక్స్ అఫీషియో ఓట్లతో వాటిలోనూ అత్యధి కం కాంగ్రెస్ ఖాతాలోకే చేరే సూచనలు కనిపిస్తున్నాయి. కార్పొరేషన్లలో మహబూ బ్‌నగర్, నల్లగొండ, కొత్తగూడెం, మంచి ర్యాల, రామగుండం.. కాంగ్రెస్‌కు దక్కడం ఖాయమని అంచనాలు వెల్లడిస్తు న్నాయి. మొ త్తంగా మునిసిపల్ ఎన్నికలు జరిగిన ఉమ్మడి 8 జిల్లాల్లోనూ కాంగ్రెస్ ఆధిపత్యం ప్రదర్శిం చిన పరిస్థితి కనిపి స్తోంది. మరోవైపు బీజేపీకి నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో మెజారిటీ సీట్లు వచ్చే అవకాశం ఉంది. నిజా మాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉంటే.. ఇందులో మ్యాజిక్ ఫిగర్ 30కి చాలా దగ్గ రగా బీజేపీ రావచ్చనే అంచనాలున్నాయి. కాంగ్రెస్‌కు 20కి అటు ఇటుగా, ఎంఐఎంకు పదికి అటు ఇటుగా డివిజన్లు వచ్చే అవకా శం ఉంది. అయితే మేయర్ ఎన్నిక నాటికి ఎక్స్ అఫీషియో ఓట్లు, ఇతర సమీకరణాలు కీలకమవుతాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఒక మునిసిపాలిటీ బీజేపీ దక్కవచ్చని అంచనాలు వెలువడుతున్నాయి.

**మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మనవే**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11** : తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ విజ యం సాధిస్తుందని చెప్పారు. బుధవారం సా యంత్రం రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, రఘువీర్‌రెడ్డితో కలిసి రేవంత్ ఆయనను కలిశారు. ఐదు నిమిషాలు అందరూ ఖర్గేతో మాట్లాడిన తర్వాత సుమారు 25 నిమిషాల పాటు ఖర్గే, రేవంత్ ప్రత్యేకంగా సమావేశమ య్యారు. తెలంగాణలో మునిసిపల్ ఎన్నికలు, కాంగ్రెస్ సాధించబోయే మునిసిపాలిటీల గు రించి రేవంత్ వివరించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై రాష్ట్ర ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా రేవంత్ చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, మునిసిపా లిటీల్లోనూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో విముఖత పెరిగిందన్నారు. తెలంగాణలో బీజేపీ పరిస్థితిపైనా ఖర్గే ఆరా తీశారని, అయితే.. తెలంగాణలోని పరిస్థి తులు బీజేపీకి ఎప్పటికీ అనుకూలం కాదని రేవంత్ చెప్పినట్లు తెలిసింది. అంతకు ముందు, మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్‌లో ఓటు వేసిన అనంతరం రేవం త్‌రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. మధ్యా హ్నం 3.10 గంటలకు ఢిల్లీకి చేరుకున్న సీఎం విమానాశ్రయం నుంచి తుగ్లక్ రోడ్డు లోని తన అధికారిక నివాసానికి వెళ్లారు. కాగా, గురువారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని, పలువురు కేంద్రమంత్రుల ను కలిసే అవకాశం ఉంది.

**ఉపాధి హామీ పనిచేస్తూ**

## గుండెపోటుతో మహిళ మృతి

**వాస్తవం : మాడుగుల**



మండల పరిధిలోని చాంద్రాయణపల్లి గ్రామానికి చెందిన మంగళపల్లి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అతని చిన్నమైన మంగళపల్లి బాలమ్మ, భర్త:కృష్ణయ్య, వయసు:52 సంవత్సరాలు, నివాసం చాంద్రాయణపల్లి గ్రామం అను ఆమె బుధవారం ఉదయం సుమారు పది గంటల ప్రాంతంలో వాళ్ల గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా పనిచే స్తుండగా మధ్యాహ్నం 12:30 సమయంలో ఆమె పని ఆపి ఆయా సంగా ఉందని చెప్పి పడుకున్నది తోటి పనివారు ఏమైందని అతని చిన్నమ్మ వద్దకు వెళ్లి నీళ్లు తాపిస్తుండగా నీళ్లు తాగుతూ ఆమె అకస్మా త్తుగా కింద పడిపోయి చనిపోయింది ఆమె మరణం యొక్క కారణం ఆమెకు గుండెపోటు అని అనిపిస్తున్నది ఆమె యొక్క భర్త కుమారులు ఆమె మరణం పై ఎటువంటి అనుమాన వ్యక్తం చేయలేదు అని ఫిర్యా దు చేసినారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

## సమ్మెలో పాల్గొనండి

**టి సాయి శేషగిరిరావు**

**వాస్తవం : జూబ్లీహిల్స్**




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిహెచ్ ఎంసి కార్మికులు ఐక్యంగా పాల్గొనా లని, బుధవారం జూబ్లీహిల్స్ నియో జ కవర్గం శ్రీరామ్నగర్ బస్తీలోని హబీబ్ ఫాతిమా నగర్ కమిటీ హాల్ వద్ద కార్మికుల ఉద్దేశించి మాట్లాడు తూ జిహెచ్ఎంసి లోని ఉద్యోగ కార్మి క సంఘాలు ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ,హెచ్ఎంఎస్, సిఐట యు,బి ఆర్ టి యు, ఏఐయు టి యు సి, అన్ని సంస్థలు సమ్మెకు పిలిపిచ్చాయని తప్పకుండా సంస్థలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొవాలని, ప్రజా సంఘా ల నాయకులు టి.సాయి శేషగిరిరావు కోరారు. పది రోజుల క్రిందటే యూ సఫ్ గూడా, బోరబండ, సంబంధిం చిన డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గురువారం వీఎస్టీ, దగ్గర ఉన్న ఆర్టీసీ కళ్యాణమండపం నుంచి, ఇందిరా పార్క్ వరకు జరగబోయే భారీ ర్యాలీకి అందరూ వచ్చి పాల్గొ వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగేష్ రామస్వామి దిలీప్, పెద్ద కుర్మ య్య,సికిందర్, తులసి బాయి, లక్ష్మ మ్మ సీత,రాణి,భాగ్యమ్మ, బాలయ్య, శివ,ఉప్పలయ్య పెంటయ్య పాల్గొ న్నారు

# ఇకపై స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

## జగనణమన కంటే ముందే పాడాలి..

## కేంద్ర హోం శాఖ కీలక ఆదేశాలు జారీ

జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించే విషయంలో కేంద్ర హోం శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించాలని అని ఆదేశించింది. జాతీయ గీతం 'జనగణ మన' పాడటానికి ముందు వందే మాతరం కూడా పాడాలని ఆదేశించింది. ఈ మేరకు బుధవారం ఉదయం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం వందేమాతరం ఆలపించేటప్పుడు అందరూ తప్పనిసరిగా నిలబడాలి. గేయంలోని ఆరు చరణాల్ని ఆలపించాల్సిందే. వీటిలో కాంగ్రెస్ 1937లో తొలగించిన నాలుగు చరణాలు కూడా ఉన్నాయి. వాటిని కూడా ఆలపించాలి. గతంలో నెహ్రూ ఆధ్వర్యంలో సెక్యులర్ అంశాలను సాకుగా చూపి, ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు గేయంలోని నాలుగు చరణాలను తొలగించారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం వాటిని కూడా తిరిగి చేర్చింది. ఈ అంశంపై గత ఏడాది కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటలయుద్ధం నడిచింది. తాజా మార్గదర్శకాల ప్రకారం సినిమా హాళ్లలో వందేమాతరం ప్లే చేయాల్సిన అవసరం లేదు. అలాగే థియేటర్లలో లేదా న్యూస్ రీల్స్‌లో ఈ గేయం ప్లే అవుతుంటే నిలబడాల్సిన అవసరం లేదు. ఇలాంటి చోట్ల ఎక్కువ మంది నిలబడటం వల్ల కార్యక్రమానికి ఆటంకం కలగడం, అలాగే శాంతి భద్రతల సమస్యను దృష్టిలో ఉంచుకుని తాజా ఆదేశాలిచ్చింది. 'వందేమాతరం' ఆలపించడానికి మూడు నిమిషాల 10 సెకండ్ల సమయం పడుతుందని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు అయినటువంటి రాష్ట్ర వేడుకలు, పౌర సన్మానాలు, రాష్ట్రపతి పర్యటన, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, మంత్రులు పాల్గొనే వేడుకలు, జాతీయ పతాకా విష్కరణ వంటి కార్యక్రమాల సందర్భంగా ఇకపై వందేమాతరం ఆలపించాలి. ఇప్పటికే పద్మ వంటి కేంద్ర అవార్డులు ప్రదానం చేసే వేడుకల్లో ఈ గేయాన్ని ఆలపిస్తున్నారు. ఈ నిబంధనలు అతిక్రమించి జాతీయ గేయాన్ని అవమానిస్తే వారికి గరిష్టంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. 'వందేమాతరం' గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించారు. తర్వాత దీన్ని ఆయనే తన ఆనంద్ మఠ్ అనే నవలలో భాగం చేశారు. ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగానే తాజా ఆదేశాలిచ్చింది.



# అమెరికాకి భారత్ తలొగ్గింది..

**భారత డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టింది**

**వాణిజ్య ఒప్పందంతో అమెరికాకు మేలు**

**భారత్‌కు ప్రయోజనం లేదు**

**'ప్రపంచం మొత్తం ఏఐ యుగంలోకి వెళ్తోంది**

**దీనివల్ల భారత ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం**

**సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ప్రమాదం**

**కేంద్రంపై రాహుల్‌గాంధీ ఆరోపణలు**

**అమెరికా సర్కారుకు భారత ప్రభుత్వం తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇరుదేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు చేసే లా ఉందని, దానివల్ల భారత్‌కు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ పై చర్చ సందర్భంగా రాహుల్‌గాంధీ లోక్ సభలో మాట్లాడారు.**



**ఢిల్లీ:** అమెరికా సర్కారుకు భారత ప్రభుత్వం తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇరుదేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు చేసేలా ఉందని, దానివల్ల భారత్‌కు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ పై చర్చ సందర్భంగా రాహుల్‌గాంధీ లోక్ సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతోపాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారని చెప్పారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలను బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదని అన్నారు.రాహుల్‌గాంధీ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'ప్రపంచం మొత్తం ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారత ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. మన డేటాను కాపాడుకునేందుకు భారత్ చర్యలు తీసుకోవడం లేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించింది' అని రాహుల్‌గాంధీ విమర్శించారు.'భారత్ ఏయే దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తోంది. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోంది' అని వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. దాంతో ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశాన్ని పక్కనపెట్టారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పురీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆర్డర్ లేవనెత్తారు. దాంతో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బడ్జెట్ గురించి మాత్రమే మాట్లాడాలని సూచించారు.రాహుల్‌గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించినాకొద్ది అధికా రపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దాంతో రాహుల్ గాంధీ కేంద్ర సర్కారు అమెరికాకు తలొగ్గిందని, భారత డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టిందని ఆరోపిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు..

# భూసేకరణ షురూ



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు అధికారులు. హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు (పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలుంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు.

# నిందితుడిని నేరస్తుడిగా చేస్తారా?



## హద్దు మీరి రాస్తే ఊచలు లెక్కించాల్సిందే

కే ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 12.02.2026

**జర్నలిజంలో** నేర వార్తలకు ప్రత్యేక స్థానం ఉన్నది. పాఠకులకు ఎక్కువగా ఆకర్శించే శక్తి నేర వార్తలకు ఉంటుంది. అయితే నేర వార్తల విషయంలో పాత్రికేయులు ఎక్కువగా తప్పులు చేస్తున్నారు. తాము ఆ సంఘటనను ప్రత్యక్షంగా చూసినట్లే రాస్తున్నారు. హత్య ఎలా జరిగిందో చెబుతున్నారు. నిందితుడిని నేరస్తుడిని చేస్తున్నారు. తామే న్యాయమూర్తులుగా మారిపోయి ఏం శిక్షలు పడబోతున్నాయో, ఎవరిది తప్పో ముందే చెప్పేస్తున్నారు.ఏకంగా తీర్పులిచ్చేస్తున్నారు. అయితే నిందితుడు వేరు నేరస్తుడు వేరు. నిందలు ఎదుర్కొన్నవారంతా నేరస్తులు, దోషులు కాదు. ఒకానొక సందర్భంలో తమకు ఎలాంటి సంబంధం లేకున్నా కొన్ని విషయాల్లో ప్రత్యక్షంగానో పరోక్షంగానే నిందితులుగా మారిపోతుంటారు. అనంతరం విచారణలో నిర్దోషులుగా బయటపడుతుంటారు. అలాంటప్పుడు ఓ పత్రికా విలేకరి నిందితుడిని నేరస్తుడిగా చూపడం ఎంత వరకు సమంజసం? ఏదైనా నేర వార్తను రిపోర్టింగ్ చేసే సందర్భంలో పోలీసుల కథనం లేదా ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకే మన రాతలుండాలే తప్ప చూడని విషయాన్ని చూసినట్లుగా నేర వార్తలను రాయడం చట్టప్రకారం తీవ్రమైన విషయమే. సరియైన ఆధారాలు లేకుండా వార్తలను రాస్తే చట్టప్రకారం విలేకర్లు కేసులను ఎదుర్కోవాల్సిన ప్రమాదం ఉంటుంది. ఉదాహరణకు ఈ వార్తను చూడండి. వరకట్నం కోసం ఓ కసాయి భర్త సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో భార్యను దారుణంగా కత్తితో నరికి చంపిన ఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో చోటుచేసుకుంది.
ఈ వార్తను గమనిస్తే..అర్ధరాత్రి 12 గంటలకు సంఘటన జరిగిందనుకుంటే.. అక్కడ విలేకరి లేరు. మరి అలాంటప్పుడు భర్తే నరికి చంపాడని విలేకరి ఎలా నిర్ధారిస్తారు? అదేవిధంగా భార్యని భర్తే చంపాడని ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేసి అతడిని నిందితుడిగా చూస్తున్నామే తప్ప ఇంకా పూర్తి విచారణ జరగలేదు..సాక్ష్యాలు దొరకలేదు. నేరం నిరూపణ కాలేదు. అలాంటప్పుడు విలేకరికి కసాయి భర్త అని రాసే హక్కు ఎక్కడుంటుంది? ఒకవేళ ఈ కేసులో మరెదైనా కారణం ఉండి నేరం వేరేవారు చేసి భర్త మీద తోసేసే కార్యక్రమం కావచ్చు.అనంతరం విచారణలో అన్ని నిజాలు తెలిసి భర్త తప్పులేదని తేలితే మనం కసాయి భర్త అని ఇచ్చిన బిరుదు సంగంతేంటి? అందుకోసమే నేర వార్తలు రాసే క్రమంలో పూర్తి నిజాలు తేలకముందే అనవసర పదాలు,ఉపమానాలు వాడకపోవడమే మంచిది.అదేవిధంగా ఏదైనా ఘటన జరిగిన సందర్భంలో బాధితులు చెప్పేవన్ని నిజాలేనని అనుకోరాదు. ఎవరిమీదనో కోపంతోనో లేదా అనుమానంతోనో వారు చెప్పే విషయాలు ఎంత వరకు అవసరమో అంతవరకే తీసుకుని వార్తను రాయాల్సి ఉంటుంది. అంతే తప్ప బాధితులు చేసే ఆరోపణలను అన్నింటిని పట్టుకుని నిందితుల మీద పుంఖాను పుంఖానుగా కథనాలు రాయడం సరియైన విధానం కాదు.
అదేవిధంగా 'ఆదివారం తెల్లవారు ఝూమున 2 గంటల సమయంలో హైదరాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డు మీద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది దుర్మరణం చెందారు.ఈ ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే కారణం' అని వార్తని రాశారనుకుంటే..ఇందులో ప్రమాదం జరిగిన ప్రదేశంలో విలేకరి లేడు..పోలీసులు లేరు. మరి ప్రమాదానికి కారణం అతి వేగం అని విలేకరి ఎలా రాశాడు? ఈ ప్రమాదానికి డ్రైవరే కారణం అని విలేకరే ఎలా తీర్పు ఇచ్చాడు? అతివేగం లేదా నిర్లక్ష్యం అనే కారణాలను పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి నిర్ధారించిన తర్వాతే తేలుతుంది.అయితే అతి వేగంతోనే ప్రమాదం జరిగింది అని రాయడంతో నేరుగా డ్రైవరే దోషి అని విలేకరి తీర్పు ఇవ్వడంపై సదరు డ్రైవర్ వార్త రాసిన విలేకరిపై చట్టపరంగా కేసులు వేయవచ్చు. ఎందుకంటే ఎలాంటి విచారణ జరపకుండానే నేనే దోషినని ఎలా తీర్పు ఇచ్చారు..ఇలాంటి వార్తతో ఎలాంటి నేరం చేయకుండానే సమాజంలో నా పరువుప్రతిష్ఠలకు భంగం వాటిల్లడమే కాక నేను మానసికంగా నష్టపోయాననే ఇందుకు బాధ్యుడినైన సంబంధిత విలేకరి అదే విధంగా ఆ వార్తను ప్రచురితం చేసిన పత్రిక యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలనే కేసును సదరు డ్రైవర్ న్యాయస్థానాల్లో వేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా కొన్ని విషాద ఘటనల్లో బాధితులకు పత్రికల్లో వచ్చే వార్తలతోనే తీరని నష్టం చేకూరే ప్రమాదం ఉన్నది.కొన్ని సున్నిత అంశాలు నలుగురికి తెలిస్తే బాధితులకు మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరి ఇలాంటప్పుడు ఆ వార్తను పత్రికల్లో ప్రచురించడం సరియైనదా? లేక ప్రచురించకపోవడం సరియైన విధానమా? అనే సందేహం వస్తుంది. అలాంటప్పుడు సమాజహితం కోసం ఆ వార్తను వదిలేయడమే మేలు. లైంగిక దాడులు, మైనర్ల నేరాలు వంటి సున్నిత అంశాల విషయంలో బాధితుల పేర్లను ప్రచురించకూడదు. బాల నేరస్తుల పేర్లు ప్రచురిస్తే 2006 జువెనైల్ యాక్ట్‌లోని సెక్షన్ 23 ప్రకారం జైలు శిక్షతతోపాటు జరిమానా విధించే ప్రమాదం ఉంటుంది. అదేవిధంగా మతకల్లోలాను , మత విద్వేషాలను, వర్గ విభేదాలను ప్రోత్సహించే విధంగా అసలు కథనాలు, వార్తలు రాయరాదు. న్యాయస్థానాలు, న్యాయమూర్తులను కించపరిచేవిధంగా వారి పరువుకు భంగం కల్గేవిధంగా వార్తను రాయరాదు. వ్యక్తి పరువుకు భంగం కలిగే విధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా వార్తలను రాయరాదు. వ్యక్తిగత జీవితంలో ఉన్న ప్రైవసీకి భంగం కల్గకుండా జాగ్రత్తలు పాటించాలి. అదే విధంగా మూఢ నమ్మకాలు, విశ్వాలను ప్రోత్సహించేవిధంగా వార్తలను రాయకపోవడమే మేలు.ఏదైనా ఘటన జరిగే సందర్భంలో పోలీసుల కథనం మేరకు లేదా బంధువులు చెప్పిన వివరాల ప్రకారం అని వార్త రాయడం శ్రేయస్కరం.అలాగే నేర వార్తలను వేగంగా పాఠకులకు అందించాలనే ఉద్దేశంతో విలేకర్లు అనేక తప్పులను చేస్తుంటారు. ఎందరిపైనో నిందలు వేస్తుంటారు..మరెందరినో దోషులను చేస్తుంటారు..చివరికి విచారణ అనంతరం ఇవేవీ నిరూపణ కాకపోతే మనం చేసే ఆరోపణలు..వేసే నిందలు చాలామందికి మానసిక క్షోభ కల్గిస్తాయి.సమాజంలో వారి పరువుకు తీరని భంగం కల్గిస్తాయి. అందుకే నేర వార్తలు రాసేక్రమంలో ప్రతి విలేకరి అత్యంత జాగరుకతతో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పరిశోధించి వార్తలను సేకరించాలి.అప్పుడే పాఠకుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా ఆయా వార్తలను విశ్వసించగలుగుతారు.

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

మరో అంశంతో మరో వ్యాసంలో...




# టీ20 వరల్డ్‌కప్‌లో సూపర్ థ్రిల్లర్..

### రెండో సూపర్ ఓవర్‌లో నెగ్గిన దక్షిణాఫ్రికా

**అహ్మదాబాద్:** టీ20 వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లో హైడ్రామా చోటుచేసుకున్నది. సూపర్ థ్రిల్లింగ్‌గా సాగిన ఈ మ్యాచ్‌లో రెండు సార్లు సూపర్ ఓవర్ వరకు వెళ్లింది. చివరకు దక్షిణాఫ్రికా రెండో సూపర్ ఓవర్‌లో 4 రన్స్ తేడాతో విక్టరీ నమోదు చేసింది. ఈ వరల్డ్‌కప్‌లో సూపర్ ఓవర్ వరకు వెళ్లిన తొలి మ్యాచ్ ఇదే. భారీ పవర్ హిట్టర్లు ఉన్న రెండు జట్లు.. మ్యాచ్‌పై చివరి వరకు తమ పట్టును కోల్పోలేదు. ఈ మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిసింది. ఫస్ట్ మ్యాచ్‌లో రెండు జట్లు కలిపి 20 సిక్సర్లు కొట్టాయి. ఇక సూపర్ ఓవర్స్‌లో మరో 10 సిక్సర్లు బాదాయి. అహ్మదాబాద్ స్టేడియం బౌండరీల మోతతో హోరెత్తింది.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 187 రన్స్ చేసింది. క్వింటెన్ డికాక్ 59, రికల్టన్ 61 రన్స్ చేశారు. అయితే చేజింగ్ మొదలుపెట్టిన ఆఫ్ఘనిస్తాన్‌కు గుర్బాజ్ మంచి స్టార్ట్ ఇచ్చాడు. అతను 42 బంతుల్లో 84 రన్స్ చేశాడు. అజ్మతుల్లా, రషీద్ ఖాన్ కూడా చెలరేగిపోయారు. దీంతో మ్యాచ్ ఆఫ్ఘన్ గెలుస్తుందనుకున్నారు. కానీ ఆఖరి ఓవర్లో 13 రన్స్ అవసరం కాగా .. మ్యాచ్ టై అయ్యింది. 19.4 ఓవర్లలో 187 రన్స్ చేసి ఆఫ్ఘనిస్తాన్ ఆలౌటైంది. మ్యాచ్ టై కావడంతో సూపర్ ఓవర్‌కు వెళ్లింది.

ఇక ఫస్ట్ సూపర్ ఓవర్‌లో ముందుగా ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్ చేసింది. ఆ ఓవర్‌లో 17 రన్స్ చేసింది ఆఫ్ఘనిస్తాన్. అజ్మతుల్లా 5 బంతుల్లో 16 రన్స్ చేశాడు. అయితే ఆ టార్గెట్‌ను అనూహ్య రీతిలో ఛేజ్ చేసింది దక్షిణాఫ్రికా. ఆఖరి బంతికి భారీ సిక్సర్ కొట్టిన స్టబ్స్ ఫస్ట్ సూపర్ ఓవర్‌ను తమ ఖాతాలో వేసుకున్నాడు.రెండో సూపర్ ఓవర్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 23 రన్స్ చేసింది. స్టబ్స్ ఓ సిక్సర్ బాదగా, మిల్లర్ రెండు భారీ సిక్సర్లు కొట్టేశాడు. ఇక చేజింగ్‌లో గుర్బాజ్ వరుసగా మూడు సిక్సర్లు కొట్టి దక్షిణాఫ్రికాను వణికించాడు. కానీ ఆఖరి బంతికి క్యాచ్ అవుట్ కావడంతో 4 రన్స్ తేడాతో సఫారీలు విక్టరీ కొట్టారు.



వాస్తవం



## కొత్త కొత్తగా....

# మొదటి ఓటు...భలే అనుభూతి

**వాస్తవం: బెల్లంపల్లి**

ఓటు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఆయుధం. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల్లో తమ సమస్యలను పట్టించుకొని, అభివృద్ధికి బాటలు వేసే సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకోవడం పౌరుల ప్రథమ కర్తవ్యం. ప్రస్తుత రాజకీయాల్లో నాయకుల అవినీతి హెచ్చు మీరిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతుండగా, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కనిపిస్తుందన్న మాటలే సర్వత్రా అనిపిస్తున్నాయి. డబ్బులు, మద్యం, కుల రాజకీయాల ప్రభావమే అభ్యర్థులను నిర్ణయిస్తున్న నేపథ్యంలో ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న అభ్యర్థులు మాత్రం డబ్బులకు తమ విలువైన ఓటును అమ్ముకోమని తెగేసి చెబుతున్నారు. భవిష్యత్ తరాల్లో మార్పు కోసం తమ ఓటుతో తీర్పునిస్తామని చెబుతున్నారు. వారి అభిప్రాయాలను వారి మాటల్లోనే విందాం...

### నా ఓటు చాలా విలువైంది..

**(కుందూరు సమహిత రెడ్డి, బెల్లంపల్లి 19 వ వార్డు)**



నాకు మొదటిసారి 19 వ వార్డులో ఓటు వేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఆలోచించి మొదటి ఓటును వినియోగించుకున్న. అసెంబ్లీ ఎన్నికల్లో అందుబాటులో లేక ఓటు వినియోగించుకోలేకపోయాను. ఈసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు వేశాను. నా ఓటు చాలా విలువైంది. అందుకే ఎక్కడ రాజీ పడలేదు.

### సంతోషం మాటల్లో చెప్పలేను...

**(చొప్పదండి లహరి, 6 వ వార్డు, బెల్లంపల్లి)**



నేను ఓటేయడం ఇదే మొదటిసారి. పోలింగ్ కేంద్రంలో ఓటు ఇలా వేయాలి అని ఎన్నికల సిబ్బంది చెబుతున్నప్పుడు గొప్ప అనుభూతి పొందాను. ఓటు అభివృద్ధిని నిర్ణయిస్తుందని తెలుసుకున్నాను. మా వార్డులో ఎవరికి ఓటేస్తే ప్రయోజనం జరుగుతుందో మొదటిసారి ఆలోచించే అవకాశం వచ్చింది. ఓటు వేసి బయటకు వస్తున్నప్పుడు కలిగిన సంతోషాన్ని మాటల్లో చెప్పలేను.

### మొదటిసారి ఓటేశాం..

**(దుర్గం నందిని, దుర్గం మనీష, 3వార్డు, బెల్లంపల్లి)**



మేమిద్దరం ఒకే కుటుంబానికి చెందిన వాళ్ళం. మాకు ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొదటి సారి ఓటు హక్కు వచ్చింది. మూడవ వార్డు నుండి ఓటు హక్కును వినియోగించుకున్నాం. మా ఓటు వల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది.

# వండిన వేట మాంసం లభ్యం

**అదుపులో ఇద్దరు నిందితులు**



**వాస్తవం: బెల్లంపల్లి, ఫిబ్రవరి 11:**

బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామంలో బుధవారం దుర్గం రాజ్ కుమార్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు చేయగా వండిన వేట మాంసం లభ్యమైందని బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారి పూర్ణచందర్ తెలిపారు. దుర్గం రాజ్ కుమార్‌ను విచారించగా తనకు దుర్గం వెంకట అనే వ్యక్తి కరెంటు తీగలు పెట్టి దుప్పిని హతమార్చినట్లు చెప్పాడన్నారు. దుప్పిని కోయడానికి వెళ్ళినప్పుడు వేట మాంసం ఇచ్చినట్లు తెలిపాడన్నారు. దుర్గం వెంకటిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడని పూర్ణచందర్ తెలిపారు. నిందితులిద్దరిని బెల్లంపల్లి అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నట్లు చెప్పారు. సోదాల్లో డిప్యూటీ రేంజ్ అధికారి గౌరీ శంకర్, సెక్షన్ అధికారి శ్రీనివాస్, ఎనిమల్ ట్రాకర్ సమ్మయ్య పాల్గొన్నట్లు చెప్పారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ గుగులోత్ మంగ



**చర్ల:వాస్తవం**

మండల పరిధిలో లింగాపురం పాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ గుగులోత్ మంగ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో, పిల్లల హాజరు,పోషకాహార పంపిణీ వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, 7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతోందా అనే అంశాలపై సర్పంచ్ ఆరా తీశారు. అలాగే పోషకాహారం సరఫరా విధానం, నాణ్యత,నిర్వహణపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు గర్భిణీలకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేయాలని. తల్లిదండ్రులు ప్రతి నెల ప్రభుత్వం ద్వారా అందే పాలు, గుడ్లు, బాలామృతాన్ని సకాలంలో తీసుకొని, పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సర్పంచ్ సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ గ్రామ అభివృద్ధికి పునాదని పేర్కొన్న సర్పంచ్, అంగన్వాడి కేంద్రాల పని తీరును మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా

# వైద్య శిబిరాలు నిర్వహించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత -**

**వాస్తవం: మందమర్రి ఫిబ్రవరి 11:**

వాతావరణ మార్పుల మూలంగా వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున వ్యాధులు నివారించేందుకు విరివిగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఎస్ అనిత సూచించారు. పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్సిలో వైద్య సేవలు, కార్యక్రమాల అమలును వైద్యులు సిబ్బందితో సమీక్షించారు. వాతావరణ మార్పులతో వ్యాధులు వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించారు. అసంక్రమణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందుగా గుర్తించి, మందులను అందించి, ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలలలో అందిస్తున్న ఆహార పదార్థాలు వివరాలను సరి చూడాలని, వంట సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాల న్నారు. 100% గర్భవతుల వివరాలు నమోదు చేసి, టీకాలు ఇప్పించాలని, క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను ముందుగా గుర్తించి, మొబైల్ ఎక్స్ రే ద్వారా మారుమూల ప్రాంతాలలో సేవలను పూర్తి చేయాల న్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

